⁘ ధనుర్మాసోత్సవమ్ ⁘ శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ⁘

⁘ రచన : శ్రీమతి తెలికిచర్ల కందిడై సీతమ్మ గారు – 12.01.2022 ⁘

⁘ సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ⁘

⁘ గానం : శ్రీమతి నల్లాన్ చక్రవర్తుల శ్రీదేవి, శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారిణి, తి.తి.దే. ⁘

**01.** పల్లవి : పరమ పురుష గోవిందా । మము పాలింపగ రారాదా ॥
పరమ పురుష గోవిందా । మము పాలింపగ రారాదా ॥
॥ పరమ పురుష ॥

**02.** చరణం : జ్ఞాన శూన్యులైన గోపాల కులము మా కులమును ।
పావన మొనరుప బుట్టిన కృష్ణా మా భాగ్యమీవు ॥
॥ పరమ పురుష ॥

**03.** చరణం : దేవర వారితో మాకును స్థిరపడు సంబంధమందు ।
వేవిధముల నౌకరి నౌకరు విడువ తగనిదై యున్నది ॥
॥ పరమ పురుష ॥

**04.** చరణం : మీ తిరునామము విలువను తెలియని మము మన్నించి ।
దీనావన ప్రాప్యంబును తిరముగ కృప చేయుమయ్యా ॥
॥ పరమ పురుష ॥

- - -